# వెన్నెక



భాష్యం రాజేశ్వరరావు

ఉవ్వెత్తున లేచి పరుగు పరుగున ఒడ్డుకు వచ్చిన కెరటం తెల్లని నురుగును మిగిల్చిలోనికి వెళ్ళిపోయింది. దాని తరువాత మళ్ళీ మరొకటి....ఇంకొకటి.... వరుసగ వచ్చి ఒడ్డును తడిపి లోనికి వెళ్ళిపోతున్నాయి.

'సమస్యలు కెరటాల్లాగే వస్తూంటాయ్! పోతూంటాయ్! ఎంత గడుదయినా. ఏ సమస్యా మనిషిని అట్టేకాలం అంటి పెట్టుకొని ఉండదు. ఇప్పుడు తనకు వచ్చిన సమస్య క్లిష్టమయినదే! ఈ నింద తన మీదనుండి పోయే దెప్పుడో?'.... ఆలోచిస్తున్నాడు శర్మ.

'ఏదో చెప్పాలని ఇటులాక్కొచ్చావు ఏమిటదీ?' సిగరెట్టు ముట్టిస్తూ అడిగేడు విశ్వం

చల్లనిగాలి సముద్రం మీద నుంచి

సుడులు తిరుగుతూవచ్చి ఒడలు తాకి పుల కింతలు కలుగ జేస్తోంది. సంధ్యారాగంతో ప్రకృతి శోభాయమానంగా ఉంది. హాయి గొలిపే ఈ సమయంలో వుల్లాసంగా వుండక శర్మ ఇంత మందకొడిగా ఎందుకున్నాడో, విశ్వానికి అంతుబట్టలేదు. ఎలాటి సమస్యలనయినా అతి తేలికగా నవ్వు ముఖంతో స్వీకరించే శర్మ ప్రవ ర్తన, తీరు ఈ దినం కాస్త వింతగానే కన్పించింది. అందుకే విశ్వానికి అసలు సంగతి తెలుసుకోవాలన్న ఆకృత అధిక మయింది. మళ్ళీ అడిగేడు. ' నీ సమస్య ఏమిటో చెప్పు?''

''చెబుతాను....మాయింమేటు కృష్ణ తెలుసును కదూ?''

''ఎవరు? మీ పెద్దనాన్నగారబ్బాయా?''

''అవును! వాడే! పెద్దనింద ఒకటి తెచ్చి నానెత్తి మీద పడేశాడు. నా మాట నమ్మక అనవసరంగా నా మీదకక్ష పెంచు కున్నాడు. ఆ కక్షతో మా ఇద్దరి మధ్యా ప్రతి క్షణాన్నీ ఒక భయంకరమైన యుగంగా మారుస్తున్నాడు! రూముకు వెళ్లాలంటేనే భయంగా ఉంది!''

"నీతో వచ్చిన చిక్కేమిటి?'' విశ్వం విసుక్కున్నాడు ''అసలు సంగతి ఏమిటో చెప్పక ఈ గొడవంతా ఎందుకు?''

''కంగారు పడకుమరి .... విషయ మంతా సవిస్తరంగా చెప్తే కాని నీకు అర్థం కాదు! మా కోమలి లేదూ? ఎవరు? మా మరదలు....ప్రస్తుతం కాకినాడలో వుందిలే! ఆమె తరచు కృష్ణకి ఉత్తరాలు రాస్తూంటుంది. ఆమె రాయక పోయినా వీడి ఉత్తరాల ప్రవాహానికి మాత్రం అంతుండదు. కృష్ణ ఎంత దురుసు మనిషి అయినా వాడిలో ఒక సుగుణం వుంది! ఏ విషయాన్నీ మనసులో దాచుకోలేడు! కోమలి వ్రాసే వుత్తరాలు కొంతకొంత భాగాలు మడచి నాకు చూపించేవాడు-ఒక అందమైన అమ్మాయి తనకు ఉత్తరం వ్రాసిందన్న గొప్పని నా ఎదట ప్రద ర్శించటానికి కావొచ్చు! లేదా ఆ మూసిన భాగంలో ఏవో రహస్య విషయాలు తనొక్కడికే వ్రాసిందని అనిపించుకోటాని కేనా అయివుండొచ్చు! మొత్తానికి ఉత్త రాలు అప్పుడప్పుడు నాకు చూపించేవాడు!

ఒకసారి కోమలి ఉత్తరం వ్రాయటం కాస్త ఆలస్యమయితే ''నీకు పాతిక ఎక రాలు వైశాల్యం గల మిత్రుడెవరయినా దొరికాడేమిటి? నన్ను మరచిపోయి నట్లున్నావ్....'' అంటూ ఆమెకి ఉత్తరం వ్రాశాడట!

నాకు ఉత్తరం వ్రాస్తూ కోమలి ఈ విషయాన్ని వ్రాసింది. కోమలి నాకు ఉత్త రం వ్రాయటం అదే ప్రథమం. బావా! అభి మానం వుంటే వ్యక్త పరచుకునే విధా నాలు వుంటాయి. కాని మరీ ఏవో హక్కు ఉన్నట్లు కృష్ణ ఇలా సాధిస్తున్నాడేమిటి? అంటూ కృష్ణ వ్రాసిన ధోరణి తనకు నచ్చనట్లుగా వ్యక్త పరిచింది కోమలి ఆ ఉత్తరంలో!

''ఎది ఏమయినా వాళ్ల దగ్గర కాబోయే వ్యక్తులు. అభిమానాన్ని అధికారంగానే చూపించు కుంటారు.'' అనుకొని నేనేమీ సమాధానం వ్రాయకుండా ఊరుకున్నాను। ఇంతలోనే ఒక గొడవ వచ్చిపడింది। కోమలి వ్రాసిన ఒక ఉత్తరం కృష్ణకి అందలేదు. దానితో ప్రారంభమయింది రభస। ఒకరోజు రూములో కూర్చొని ఫైళ్లు తిరిగేస్తూ వుంటే సుడిగాలిగా దూసు కొచ్చాడు కృష్ణ। దాచేసినట్లు మాట్లాడాడు. తనకీ, కోమలకీ మధ్య ఉన్న అనురాగం చూపి ఈర్ష్యపడు తున్నానని నన్ను నిందించేడు। ఆఖరికి సాయంత్రం నా పెట్టె కూడా తీసి వెతి కాడు। అదే సమయంలో నేను రూము లోకి అడుగుపెట్టడం జరిగింది। అతని ప్రవర్తనకు నివ్వెరపోయాను. కృష్ణ ఇంతకు తెగిస్తాడను కోలేదు. తన దొంగపని బయటపడి నందుకు సిగ్గుపడాల్సింది పోయి ఆ ఉత్తరాన్ని నేను చదివి చించి

ఎన్నిక....
స్త్రీ జీవితంలో ఎన్నిక సమస్య ఒకేఒక్కసారి ఎదురౌతుంది.
ఎన్నిక జరిగేవరకు సమస్యలు ఒడ్డును తాకి సముద్రంలో
కలిసిపోయే కెరటాల్లా మనసును చికాకు పరుస్తూనే వుంటాయి!

"ఇదిగో చూడు ఈ ఉత్తరంలో కోమలి ఏమని వ్రాసిందో? పది దినాల క్రితం తనో ఉత్తరం వ్రాసిందట। అది నాకు అందలేదు....ఏమయిందో? నువ్వు కాని తీశావేమిటి?'' అదోలా అను మానంగా చూస్తూ అడిగాడు.

నేను తీయలేదని చెప్పాను। కాని నా మాట మీద అతనికి నమ్మకం కల్గినట్టు లేదు. రోజంతా ఏదో గొణుక్కుంటూనే వున్నాడు. ఇక మర్నాడు ఉగ్గబట్ట లేక పోనీకూడదేమో। నేనే ఆ ఉత్తరాన్ని తీసి అవతల పారేసి ఉంటానని మరోనింద వేశాడు, ఇది తట్టుకోవడం నాకు దుస్సహమయింది' ఆ రాత్రి కోమలికి నేను ఈ విషయాలన్నీ వివరిస్తూ ఉత్తరం వ్రాశాను ''కోమలీ। ఆ ఉత్తరంలో నువ్వేం వ్రాశావో మళ్ళీ మరో ఉత్తరంలో కృష్ణకి రాసి పడేయ్। నీకు పుణ్యం ఉంటుంది. లేదా మాటలకో. అనుమానంతో కృష్ణ నా ప్రాణం తోడేస్తున్నాడు. అందుకు కోమలి సమాధానం వ్రాయనే లేదు. కృష్ణకి మాత్రం నా మీద ప్రతి దినానికీ కక్ష

మాత్రం పెరుగుతోంది. అతడే మన్నా మౌనంగా వూరు కోవటం తప్ప మరేమీ చేయలేక పోతున్నాను'' కొంచెం పేపు ఆగి అన్నాడు శర్మ "విశ్వం....నాకు మతి పోతోంది ఈ నింద నా మీద నుండి ఎలా పోతుందో నాకు అర్థం కావటం లేదు!''

విశ్వం సిగరెట్టు దమ్ము గట్టిగా పీల్చి పొగ గాలిలోకి వదుల్తూ విలాసంగా నవ్వేడు.

''చూడు శర్మా! నీ దృష్టిలో సహృదయుడు అయిన వ్యక్తి నీ మీద నింద వేస్తే బాధ పడినా అర్థముంది. కృష్ణ ఎలాటి మనిషో తెలిసి కూడా ఇలా బాధ పడడంలో అర్థం లేదు. అలాటి వాళ్ళ నిందలకీ, ఛీత్కారాలకీ విలువే వుండదు. ఇక పోతే నీ సమస్యకి ఒకటే పరిష్కారం. నువ్వు వెంటనే రూము మారిపో. రోజూ ఒకళ్ళకొకళ్ళు ఎదుట పడటం కూడా ఈ సమయంలో అంత మంచిది కాదు.'', ఇసుక దులుపుకుంటూ లేచాడు విశ్వం ''పద! ఒకసారి లైబ్రేరి కెళ్ళి పేపరు తిరగేసి పోదాం. ఇక ఈ విషయాన్ని అట్టే సీరియస్‌గా ఆలోచించకు''

శర్మ మౌనంగా లేచాడు. ఇద్దరూ ఇసుక లోంచి మెల్లిగా అడుగులేస్తూ రోడ్డు వైపు నడిచేరు.

*    *    *

విశాఖ పట్టణంలో అద్దెకు రూము దొరకటం ఏమంత సుళువయిన పనికాదు. వారందినాలు కాళ్ళు అరిగేలా తిరిగి ప్రయత్నించినా శర్మకు రూము దొరకలేదు. ఆ రూములోనే కృష్ణతో ఎడ మొహం. పెడ మొహంగా ఉండడం తప్పలేదు.

ఇంతలో శర్మకు తండ్రిదగ్గరనుండి ఉత్తరం వచ్చింది. వెంటనే బయలుదేరి రమ్మని. వుద్యోగంలో ప్రవేశించాక ఇంత వరకు ఇంటికి వెళ్ళటం కుదరనే లేదు. ఆఫీసులో పని రద్దీవలన ఇంతకాలం శలవు తీసుకోటానికి వీలు చిక్కనేలేదు. తనవాళ్ళందర్నీ చూడాలనే ఉబలాటం ఒక

ఎంప్లాయ్ మెంటాలిటీ

మంత్రిగారు ఒక చిన్న పల్లెటూరు వచ్చి, అక్కడి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ''ఈ స్టేషన్‌లో ఎంత మంది పని చేస్తున్నారు?''అన్నాడు ఇన్‌స్పెక్టర్‌తో.

''ముగ్గురండీ!''

''ఇంత చిన్న ఊరికి ముగ్గురుకుసరిపడేంత పని ఏముందీ?'' అన్నాడు మంత్రిగారు.

''లేదనుకోండి....కాని మేమిక్కడ లేకపోతే ఆరుగురికి సరిపడే పని పడుతుందండీ!'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

వైపు-కృష్ణ ప్రవర్తన బాపుండక మనసు. స్థలం మార్చుకోటం మరోవైపు- కృష్ణ తనమీద వేసిన అభాండాన్ని కోమలితో చెప్పి కొంత ఉపశమనం పొందాలని ఇంకొక వైపు- ఇన్ని కోరికలు మనసులో ఉంచుకొని ఊరికి బయలుదేరాడు శర్మ. వెళ్ళిన ఉదయం విశ్రాంతి తీసుకొని సాయంకాలం ఇల్లు కదలబోతుంటే తండ్రి అన్నాడు -"కోమలికి పెళ్ళి చెయ్యటానికి అత్తయ్యా. మామయ్యా తొందర పడుతున్నార్రా!"

"అలాగా!" అన్నాడు శర్మ బూటు ముడివేసుకుంటూ.

"వయసొచ్చిన పిల్లని వాళ్ళు మాత్రం ఎంతకాలం గుండెలమీద ఉంచుకుంటారు చెప్పు? ఇంతకాలం పెళ్ళిమాట ఎత్తితే నువ్వు కాదనే వాయిదా వేసేది కోమలి. ఇప్పుడు వివాహానికి సుముఖంగా వుందట. ఇంక ఆలస్యం నీమీదే వుంది."

"ఏమిటి మీ రంటున్నది?" అన్నట్లు తండ్రివైపు ఆశ్చర్యంగా చూశాడు శర్మ.

"బావనా- ఆపిల్ల పెళ్ళి చేసుకుంటానని పట్టుపట్టి కూర్చుందట. కోమలి మా కోడలు కావటంకూడా అదృష్టమే. నువ్వు కూడా ఆలోచించు" అంటూ పేపరులో మునిగిపోయా డాయన.

శర్మ తన చెవుల్ని తనే నమ్మలేక పోయాడు. నమ్మ శక్యంకానివార్త వింటున్నప్పుడు- మనసు పొరల్లో ఎక్కడో మిణుకుమిణుకు మనే ఆశ నెరవేరుతుందని హఠాత్తుగా తెలిసినపుడు- కలిగేసంభ్రమం పొందే గగుర్పాటు, ఏర్పడే విస్మయంతో శర్మ కొంతసేపు కనులు మూసుకొని వుండిపోయాడు. కోమలి....కోమలి ఏమన్నది? తననే చేసుకుంటానందా?- అయితే. కోమలికి కృష్ణమీద ఏంలేదా? నిజంగా?....వట్టి సానుభూతితో కూడిన అభిమానమేనా? -శర్మ మనసు రంగుల హరివిల్లే అయింది.

"నిజంగా.... నేను అదృష్టవంతుణ్ణి."



అనుకున్నాడు. శర్మ అత్తయ్యగారింటికి బయలుదేరుతూ.

* * *

"అదృష్టం నీదేకాదు బావా ...నాది కూడాను.. " అంది కోమలి.

శర్మ ప్రశ్నార్థకంగా చూశాడు.

"నీలాటి ఉత్తముణ్ణి భర్తగా పొంద గలగటం నిజంగా పూర్వజన్మ సుకృతమే!" తలవంచుకొంది కోమలి. ఆమె చెంపలు సిగ్గుతో కెంపులే అయ్యేయి.

ఆ రాత్రి శర్మకు నిద్ర నిండా కమ్మనికలలే. కలలనిండా బుగ్గలు కెంపులయిన కోమలే!

* * *

కోమలి శర్మను పెళ్ళి చేసుకోబోతోందని తెలిసి కృష్ణ ఆఘమేఘాలమీద వచ్చేశాడు. సరాసరి కోమలిదగ్గరికే వెళ్ళాడు

కృష్ణని చూస్తూనే నవ్వుతో ఆహ్వానించింది కోమలి. తనమీద కురవబోయే వడగళ్ళవానని ఎలా భరించాలా అని ఒక మూల భయంగానే వుంది ఆమెకు.

"నువ్వు రాయకపోయినా నాకు తెలిసిందిలే! శర్మను చేసుకుంటున్నావటగా!" అన్నాడు కృష్ణ.


సంభాషణ ఆరంభిస్తూనే "నువ్వెలా రాస్తావ్, రాయటానికేనా సిగ్గుండాలి.... నా మీద తృణీకారంతో ఊరుకున్నావు కాని సిగ్గుచేత అయివుండదులే....సిగ్గు కొంద రాడవాళ్ళకే సాధ్యం—నీ లాంటి వాళ్ళకి కాదు—లేకపోతే మానాభిమానాలు వున్నవాళ్లు ఇలా ఒకటి చెప్పి మరొకటి చేయరు ..."

"ఒకటి చెప్పి మరొకటి చేయటానికి, నీతో ఎప్పుడు, ఏది చెప్పాను?" అంది కోమలి పౌరుషపడి.

"వేరేగా చెప్పాలేమిటి? నన్ను తప్ప నేను వేరొకణ్ణి చేసుకోనూ-అని నువ్వునా పట్ల ప్రవర్తించిన విధానం. చెప్పదా? నాకు ఉత్తరాలు వ్రాసి-నా మీద జాలిపడి-వెక్కిరింతలతో, వేళాకోళాలతో నన్ను ఎందుకు రెచ్చగొట్టావ్? నేను అసలే వెర్రివెధవనని నీకు తెలియదా? హుం? చిన్నతనం నుంచి నిన్ను ఎంతగా నా మనసులో ఆరాధించానో నీకేం తెలుసు?" కృష్ణ మాట్లాడటం ఆపి కోమలివంకచూశాడు.

ఆ ప్రశ్నకు తనదగ్గర జవాబు లేక ఖాళీయయిన మనసుతో కూచుంది కోమలి.

"మెత్తని కత్తితో పీక కోయటం మీ జాతికే చేతనయింది. ఇష్టం లేకపోతే దూరంగా వుండాలి, మనసుల్తో ఆడుకోవటం మీకు సరదా కావచ్చు. కాని ఎదుటవాళ్ళకి అది ప్రాణాంతకమని గుర్తించాలి కోమలీ! నన్ను పెట్టిన ఆరడికి ప్రతిఫలం అనుభవిస్తావ్! వాడూ మగవాడే! అహంకారం ఏ మగాడికయినా పుట్టుకలో వస్తుంది. ఇవాళ పిల్లిలా ఉన్నా




గేపు పుట్టికట్టాక నిన్ను మింగగలడు. జాగ్రత్త!'' రొప్పుతూ ఆగాడు కృష్ణ.

కోమలి చిన్నగా నవ్వి అంది.

''కృష్ణా! నీ మాటలు వింటూంటే నవ్వొస్తోంది. పురుష సహజమయిన అహంభావంతో శర్మ ఎప్పటికయినా నన్ను బాధిస్తాడన్నావ్. అతను అహంకారి కాడు. కనీసం నీలా తొందరపాటు పడేమనిషయినా కాడు. అతనికీ తొందర స్వభావం వుంటే -ఒక ఉత్తరం విషయంలో నువ్వు మంచి చెడూ తెలియకుండా అతన్ని అనుమానించి, నిందించినందులకు- నీ మీద చేయిచేసుకొని వుండేవాడు. అతనికి అది పెద్ద కష్టమేం కాదు. ఎంతో ఓర్పుఉంటే తప్ప అటువంటి పరిస్థితుల్లో ఏ మగాడూ ఊరుకోడు. నువ్వు ఎంతో నీచంగా మాట్లాడినపుడు కూడా అతను నిన్ను తిరిగి ఒకమాటయినా అనలేదు. తనబాధ తనే పడ్డాడు. నాకు ఉత్తరం వ్రాసి తనమీదనుండి ఈ నింద తొలగించమన్నప్పుడే అతని ఉన్నతత్వం నాకు అర్థమయింది. ఇక పోతే నీ విషయము చెపుతున్నాను .... ఒక ఉత్తరం గురించి చిన్నప్పటినుంచీ ఎంతో దగ్గరగా ఉన్న మనిషిని_ అన్నని అయినా ఆలోచించకుండా- అనుమానించి అంత నీచంగా మాట్లాడావే! రేపు భార్యగా నన్ను ఎన్ని విషయాలలో అనుమానించి బాధిస్తావో? ఇవన్నీ ఆలోచించుకునే నేను

నా భర్తను ఎంచుకోవటం విషయంలో ఒక నిర్ణయానికి రాగలిగాను. ఇక పోతే నిన్ను పెళ్ళి చేసుకుంటానని నా ఉత్తరాల్లో నీ కెప్పుడూ వ్రాయలేదు. బావగా నీ మీద నాకు అభిమానముంది. అది ఇక మీదకూడా ఉంటుంది. కాని నీలాంటివాణ్ణి మాత్రం జీవితభాగస్వామిగా ఆహ్వానించలేను. ఇలా మాట్లాడవలసి వచ్చినందులకు నన్ను క్షమించు....''

"ఆహా! అయితే శర్మవచ్చి నీ మనసు బాగా మార్చాడన్న మాట! వాడు ఇక్కడికివస్తూంటేనే అనుమానించానులే! నీ దగ్గర ఈ విషయం చెప్పుకుని ఏడుస్తాడని నాకు తెలుసు. ఉత్తరం తీయలేదని వాడు చెపితే నమ్మేవు. నేను వాడే తీసి ఒట్టి చెపితే నమ్మవన్నమాట!''

కోమలి అందంగా నవ్వింది.

''నేను నమ్మను బావా! ఎలా నమ్ముతాను?''

''ఏం? ఎందుకని నమ్మకూడదు? ఆ ఉత్తరం వాడు తీశాడో లేదో నువ్వు చూశావేమిటి?''

''ఆ ఉత్తరం శర్మ తీయలేదని నేను ఖచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే- అసలు నే నా ఉత్తరాన్ని పోస్టు చెయ్యలేదు!''

''ఆ?''

''అవును! ఉత్తరం వ్రాసి ఆ కవరు తలగడ క్రిందనే పెట్టి మర్చిపోయాను. పోస్టుచేశాననే అనుకొని తరువాత 'నీకది అందలేదా' అని వ్రాశాను. ఇరవై రోజుల తర్వాత చూస్తే తలగడక్రిందే కనబడింది ఆ ఉత్తరం. కావాలంటే చూపిస్తానుండు!'' అంటూ గదిలోకి వెళ్ళి తీసుకొని హాలులోకి వచ్చింది కోమలి. కృష్ణ హాలులో లేదు. వీధిగేటు విసురుగా పడ్డ చప్పుడుమాత్రం కోమలి చెవులకు వినిపించింది! *

## ఎండింగ్ పాయింట్

''సుఖాంతము, దుఃఖాంతము, నిజమైన సోషలిజమూ అంటే ఏమిటి?''

"యుద్ధానికి ముందు నీకొక ప్రియురాలుండి, ఆమెను బైటికి తీసుకెళ్ళే ఖర్చు భరించలేని స్థితి సుఖాంతం. యుద్ధ సమయంలో నీ దగ్గర ఖర్చులు భరించే డబ్బు ఉండి - ప్రియురాలు కానీ, ఆమెను తీసుకొని వెళ్ళదగిన స్థలం కానీ దొరక్క బాధ పడే స్థితి దుఃఖాంతం. ప్రియురాలు ఉండి, ఆమెను బైటికి తీసుకొని వెళ్ళే తగిన స్థలమూ ఉండి కూడా, అందుకు తగిన వ్యవధి లేకపోవటం నిజమైన సోషలిజమే! ఎందుకంటే యీ నిజమైన సోషలిజమ్‌లో నీవు ఎప్పుడూ పార్టీ మీటింగుల్లోనే ఉండి తీరాలి గనుక!